స్వర్ణసాగరం



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# పూతలపట్టు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి భారీ స్పందన







పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

పూతలపట్టు మండల కేంద్రంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఘనవిజయం సాధించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ డి. రమేష్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సమావేశానికి నియోజకవర్గం లోని వివిధ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా బీసీలు, కాపులు, రెడ్డి, నాయుడు వంటి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డి. రమేష్ బాబు గారు మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో, పేదల సంక్షేమంలో, రైతుల అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు అమోఘమని పేర్కొన్నారు. సుస్థిరమైన పరిపాలన, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించగల శక్తి కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.ఈ సమావేశంలో ముఖ్య నాయకులు తికారాం వెంకటేశు కుమార్ రెడ్డి, పరదేశి సెల్వం, మస్తాన్, నాగరాజు నాయుడు, జై చంద్ర, చిట్టిబాబు, ప్రతిభ, చంగల్ రాయులు, బాలయ్య తదితరులు పాల్గొని పార్టీ బలోపేతంపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. పూర్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి ఇతర పార్టీలకు వెళ్లిన పలువురు నాయకులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ, "ఇంటింటా కాంగ్రెస్ పార్టీ – – ప్రజల్లో మార్పు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.ఈ సమావేశం విజయవంతం కావడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం మరింత పెరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# వేము ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమం పూతలపట్టు సీఐ గోపి







పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

పూతలపట్టు సమీపంలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో డ్రగ్స్ వినియోగం మరియు వాటి దుష్ప్రభావాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఈగల్ సెల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ప్రసాద్ గారు, పూతలపట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. గోపి గారు, చిత్తూరు డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి వి. కీర్తన గారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా శ్రీ జి. ప్రసాద్ గారు మాట్లాడుతూ, యువత తల్లిదండ్రులు మరియు గురువులను గౌరవించడం ద్వారా సత్పథంలో నడవాలని సూచించారు. చెడు అలవాట్లు సులభంగా అలవడతాయని, కానీ వాటిని విడిచిపెట్టడం చాలా కష్టమని హెచ్చరించారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, సామాజిక ప్రభావాల వల్ల కొందరు యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ పత్రికలు చదవడం ద్వారా మంచి నాయకులు, ఆదర్శ వ్యక్తుల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.చిత్తూరు డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి వి. కీర్తన గారు మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన శరీరం మరియు మనసుపై నియంత్రణ కలిగి ఉండటం అత్యంత ముఖ్యమని చెప్పారు. స్వీయ నియంత్రణ లేకపోతే అది వ్యక్తిగతంగానే కాక సమాజానికి కూడా హానికరమని వివరించారు.పూతలపట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. గోపి గారు మాట్లాడుతూ, గంజాయి మాత్రమే కాకుండా అనేక రకాల మత్తు పదార్థాలు సమాజంలో విస్తరిస్తున్నాయని తెలిపారు. సరదాగా ప్రారంభమైన అలవాట్లు క్రమంగా వ్యసనాలుగా మారుతాయని హెచ్చరించారు. మనసును అదుపులో ఉంచుకోవడమే డ్రగ్స్ వంటి చెడు అలవాట్ల నుంచి బయటపడే ప్రధాన మార్గమని చెప్పారు. డబ్బు ఖర్చు చేసి ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవడం బాధాకరమని, స్వీయ క్రమశిక్షణతోనే జీవితంలో విజయాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి తనతో పాటు సమాజాన్ని కూడా మంచి మార్గంలో నడిపించాలని కోరుకోవడం నిజమైన వ్యక్తిత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ బి. గిరిబాబు గారు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నవీన్ కిలారి గారు మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ బారిన పడకుండా స్వీయ నియంత్రణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ దుష్ప్రభావాలపై స్పష్టమైన అవగాహన పొందారు.

## కోమా బాధితుడికి కన్నతల్లి కసాయి వియోగం

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 08



జన్మనిచ్చిన కన్న తల్లి కూతురుతో కలిసి తనను ఇంటి లోకి రానివ్వకుండా ఇంటితో నీకు ఎటువంటి సంబంధం లేదు అని అంటున్నారని కరకంబాడి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన సిద్ధార్థ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం కరకంబాడి బీసీ కాలనీలోని తమ ఇంటి ముందు నిలబడి మీడియాకి తన గోడును తెలిపాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ2016 నుంచి కష్టపడి ఒక ఇంటిని నిర్మించుకోవడం ప్రారంభించామని అయితే 2021 లో ఇంటికి సంబంధించిన మెటీరియల్ తీసుకొని రావడానికి వెళ్తుండగా తిరుపతి లోని రమీ గెస్ట్ లైన్ సమీపంలో నాకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నేను ఒక కన్ను కోల్పోవడమే కాకుండా, 21 రోజుల పాటు కోమాలోకి వెళ్లాను. కోమా నుంచి బయటకు వచ్చినా సుమారు ఆరు నెలల పాటు స్పృహ సరిగ్గా లేక ఎక్కడ ఉన్నానో కూడా తెలియని స్థితిలో గడిపాను. ఆరోగ్యం బాగైన తర్వాత ఇంటికి వచ్చేసరికి తాను నిర్మించుకున్న ఇంట్లోనే తనకు చోటు లేకుండా పోయిందని ఆవేదన చెందారు.మా అమ్మ, అక్క కలిసి ఇంటితో నీకు ఎటువంటి సంబంధం లేదని నువ్వు ఇంట్లోకి రావడానికి వీల్లేదని అంటున్నారని తెలిపారు. ఈ ఇల్లు నువ్వు కట్టింది కాదని, అసలు ఈ ఇంటికి నీకు సంబంధమే లేదంటూ బయటకు గెంటివేస్తున్నారు. అంతేకాకుండా ఇంటికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడి వస్తే ఇప్పుడు నన్ను నా సొంత ఇంటికే రాకుండా చేస్తున్నారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు స్పందించలేదని ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

## ఏపీ వైద్య ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8




ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెడికల్ ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వం ఆదేశాల పిలుపుమేరకు బుధవారం పి కొత్తకోట వైద్య సిబ్బందిలు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాధ మాట్లాడుతూ ఏపీ వైద్య ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమాదేవి మరియు డాక్టర్ కోమల. డాక్టర్ కుమార్ రాజా. డాక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు. డాక్టర్ సోమేశ్వర్. డాక్టర్ అరవింద్. మరియు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆదేశంతో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన బోరు

### జ్యోతి నగర్‌లో-- త్రాగునీటి అవసరాల రీత్యా ఏర్పాటు



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

రేణిగుంట మండలంలోని జ్యోతి నగర్, రమణ విలాస్ సర్కిల్ వద్ద త్రాగునీటి సమస్య పరిష్కారానికి కీలక చర్యగా నూతన బోరు ఏర్పాటు చేపట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బోరు త్రవ్వక పనులు ప్రారంభించి, పూజలు నిర్వహించిన అనంతరం బోరు ఏర్పాటు చేశారు. ఈ బోరు ఏర్పాటు ద్వారా గ్రామంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీసుకున్న చర్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. జ్యోతి నగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన ఎదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి చంద్ర, ఆర్డబ్ల్యుసి సిద్ధారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదం, యూనిట్ ఇంచార్జి బాబు, మేరీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం సముద్ర తీరంలో తమిళనాడు బోట్ పట్టివేత

ముత్తుకూరు:స్వర్ణ సాగరం



కృష్ణపట్నం పోర్టుకు సుమారు 6 నాటికల్ మైళ్ల దూరంలో అక్రమంగా వేటకు వచ్చిన చెన్నైకి చెందిన ఫిషింగ్ బోట్‌ను అధికారులు పట్టుకున్నారు. IND-TN-02-MM-2001 నంబర్ గల ఈ బోట్‌ను తనిఖీ చేయగా, అందులో సుమారు రూ.5 లక్షల విలువైన చేపలు ఉన్నట్లు గుర్తించారు. బోట్‌లో ఉన్న మత్స్యకారులు ను అదుపులోకి తీసుకుని, బోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టు కున్న బోట్‌తో పాటు మత్స్యకారులను అధికారులు జువ్వలదిన్నెకు తరలిస్తున్నారు.

## వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

### డాక్టర్ లక్ష్మినరసమ్మ

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



ఐరాల మండలం,బుధవారం ఎఫ్డిపి కార్యక్రమంలో భాగంగా ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జి.ఎస్. లక్ష్మినరసమ్మ చుక్కా వారి పల్లి సచివాలయంలో ఎఫ్డిపి కార్యక్రమంలో రోగులను పరీక్షించి మందులు ఇప్పించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ ప్రజలకు వేసవికాలం లో కలుగు ఇబ్బందులు వడదెబ్బ లక్షణాలు నివారణ పద్ధతులు ఒకవేళ ఏదైనా వడదెబ్బ లక్షణాలు కనిపించినచో దగ్గర ఉన్నటువంటి మెడికల్ వసతులను సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు, అదేవిధంగా షుగర్ బిపి పేషెంట్లు నిర్ణీతమైన డైట్ ప్లాన్ ను పాటించాలని గర్భవతులు బాలింత తల్లులు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ వివరించారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదిలక్ష్మి ,ఎం ఎల్ హెచ్ పి నిర్మల, 104 డీఈఓ మనోజ్ కుమార్ ,ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్

### చైర్మన్ కె ఎస్ జవహర్

కాణిపాకం స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



కాణిపాక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, స్వామి వారిని దర్శించుకున్నారు, మరియు వీరితోపాటు ఎస్సీ కమిషనర్ సెక్రటరీ చిన్న రాములు ఐఏఎస్ , కమిషన్ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందించి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరింటెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## 8వ తారీకు జీతాలు పడలేదు ఇది వైద్య ఆరోగ్య ఉద్యోగుల శాపమా లేక పాపమా

### ప్రజాఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో పని సేయు సిబ్బంది కి 8 వ తారీకు అయినా జీతాలు పడలేదు ఇది వైద్య ఆరోగ్య ఉద్యోగుల శాపమా పాపమా అని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు A లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తపరచారు వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఎండనక వాననక రాత్రి అనక పగులు అనక కష్టపడి ఉద్యోగాలు సేస్తున్నాము మాకు ఇంతవరకు ఎందుకు జీతాలు చిత్తూరు సబ్ ట్రెసరీ అధికారులు ఎందుకు సేయలేదని జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారికీ అయ్యి చిత్తూరు సబ్ ట్రెసరి వారి పరిధిలో ఉన్నవారికి రాలేదని ఆవేదన వ్యక్తపరచారు ఈ విషయం రేపటి లోగ జీతాలు పడక పోతే శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ గారి ద్రుష్టి కి తీసుకొని వెళ్లి తరువాత కార్యాచరణ సేస్తామని లక్ష్మీనారాయణ తెలిపారు అందరం ఇంటి బాడుగలు కిరాణా అంగడి వాళ్లకు బ్యాంకు లల్లో తీసుకున్న లోన్ లకు ఈఎంఐ కట్టలేక అధిక ఒడ్డీలు పడుతాయని ఆవేదన తెలిపారు వెంటనే డిస్టక్ ట్రెసరి అధికారి గారు పరిష్కరించాలని తెలిపారు

# చిన్నారి మృతి పట్ల విద్యాశాఖ సంతాపం... తల్లిదండ్రులకు భరోసా...

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 8



ఏర్పేడు మండలం చిందేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి సుస్మిత మృతి విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి–II ఏ. దయాకర్ చిన్నారి మృతదేహాన్ని సందర్శించి, మండల విద్యాశాఖ తరఫున ఆమె తల్లిదండ్రులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ ఘటనపై స్పందించిన ఆయన, విషయాన్ని మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి, కుటుంబానికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే విద్యార్థుల భద్రత దృష్ట్యా ముఖ్యమైన సూచనలు చేశారు. ఏప్రిల్ 23వ తేదీ వరకు పాఠశాలలు ఒక్క పూట మాత్రమే నిర్వహించబడతాయని, ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి గుంటలు, చెరువుల వద్దకు వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిందేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, ఉపాధ్యాయుడు దేవరాజులు, సిఆర్పి సురేష్ కూడా చిన్నారి మృతి పట్ల తమ సంతాపాన్ని తెలియజేశారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం... అండగా నిలిచిన ప్రగతి సంస్థ..

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 8



ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన విషాద ఘటనలో ఆరేళ్ల చిన్నారి నీటి కుంటలో పడి మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.అలాగే, తన వంతుగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఈ క్లిష్ట సమయంలో అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న ఏర్పేడు మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జి నాగరాజునాయుడు కూడా స్పందించి, తన వంతు సహాయాన్ని ప్రగతి సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ, ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబానికి సమాజం మొత్తం అండగా నిలవాలని, దాతలు తమకు తోచిన విధంగా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# "అకాల సంఘటనలకు" "చేయూత""జీవనజ్యోతిబీమా యోజనపీఎం సురక్షబీమాయోజన"

## బాధిత కుటుంబానికి రూ 2 లక్షల చెక్కు అందించిన స్టేట్ బ్యాంక్ మేనేజర్ తేజస్విని

తోటపల్లి గూడూరు . స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



అకాల సంఘటనలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి) పీఎం సురక్ష బీమా యోజన ద్వారా ప్రయోజనం చేకూరుతుందని తోటపల్లి గూడూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ తేజస్విని పేర్కొన్నారు జీవనజ్యోతి బీమా క్లెయిమ్ తో శాంక్షన్ కావడంతో రూ 2లక్షలు బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు.దీనికి సంబంధించిన వివరాలివి.మండలంలోనిఇసుక పాలెం గ్రామానికి చెందినపి గురవమ్మఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ నారాయణ ద్వారా జీవనజ్యోతి బీమా చేయించడం జరిగింది.ఇటీవల గురవమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.దీనికి సంబంధించిన క్లెయిమ్‌శాంక్షన్ క్రింద మంజూరైనరూ రెండు లక్షలచెక్కును ఆమె కుమారుడు పి నాగేంద్ర కు స్టేట్ బ్యాంక్ మేనేజర్ తేజస్విని చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తోటపల్లి గూడూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ నారాయణనెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సతీష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# "నిరుపయోగంగా""బహుళ ప్రయోజన" "సౌకర్య గోదాములు"విష జంతువులకు" "నిలయాలు"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8







సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలంలో రైతుల ప్రయోజనాల కోసం గత ప్రభుత్వంలో బహుళ ప్రయోజన సౌకర్య గోదాములురూ 40 లక్షలు నాబార్డ్ నిధుల ద్వారాడిసిసి నుంచి ఆయా పిఏ సి ఎస్ పరిధిలో విలుకానిపల్లిసౌత్ ఆములూరువరిగొండ గ్రామాలలో నిర్మాణంజరిగి మంత్రుల ద్వారా "అట్టహాసం పట్టపగలు"సామెతగా ప్రారంభాలు జరిగాయి. ఈ నిర్మాణాలు సక్రమమైన మౌలిక వసతులు లేని చోట్ల దారులు లేని ప్రాంతంలో రవాణాకు అసౌకర్యంగా ఆగమేఘాల మీద కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి నిర్మించడం జరిగింది. ప్రస్తుతం ఆ గోడౌన్లు నిరుపయోగంగా మారి విష జంతువులకు నిలయంగా మారాయి వీటివల్ల సొసైటీలకు కనీసం రూపాయఆదాయం కూడా వచ్చే అవకాశం లేదు. నిర్మాణానికి ఉపయోగించిన మూడు గోడౌన్లకు కోటి 20 లక్షలకు గాను 4%వడ్డీ కింద అసలు ప్లస్ వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా సహకార బ్యాంకులు కోలుకోలేని పరిస్థితిలో కూరుకొని పోయి ఉన్నాయి అవగాహన లోపంబాధ్యత వ్యవసాయ శాఖ బాధ్యతరాహిత్యం అన్ని కారణాలు తోడైప్రస్తుతం మూడు గోడౌన్లు మూలబడ్డాయి

# అక్రమ రిజిస్ట్రేషన్ కాదు... కోర్టు ఆదేశాల మేరకే రిజిస్ట్రేషన్

## స్థల యజమానుల వివరణ....అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయన్న స్పష్టీకరణ

## తప్పుడు ప్రచారం చేస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 8



ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామ ప్రాథమిక పాఠశాల భూమి వివాదంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత భూమి యజమానులు స్పందిస్తూ, తాము ఎలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ చేయలేదని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన పత్రాలు, కోర్టు తీర్పులు, హైకోర్టు ఆదేశాల ఆధారంగానే తమ పేరున రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు.భూమి యజమానుల వివరాల ప్రకారం, ఈ స్థలాన్ని తమ తాతగారు 1962లో ఓ క్రిస్టియన్ మిషనరీ వద్ద నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేశారని, అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆ డాక్యుమెంట్లు కోర్టుకు కూడా సమర్పించినట్లు పేర్కొన్నారు. తర్వాత ప్రభుత్వం ఆ స్థలంలోని కొంతభాగంలో పాఠశాల నిర్మించిందని, అప్పట్లో ఆ భూమికి బాడుగగా నెలకు రూ.5 చెల్లించేదని వివరించారు. అనంతరం ఆ మొత్తం సరిపోదని తమ తాతగారు 1977లో అభ్యర్థించగా, అప్పటి డెవలప్‌మెంట్ అధికారి బాడుగను రూ.25కు పెంచుతూ ప్రొసీడింగ్స్ జారీ చేశారని వెల్లడించారు. తరువాత కొందరు వ్యక్తులు స్థలాన్ని అమ్మాలని ఒత్తిడి చేసినప్పటికీ తాము నిరాకరించడంతో కోర్టు వివాదం ప్రారంభమైందని చెప్పారు. 1991లో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. అనంతరం పాఠశాల ఇప్పటికే నిర్మించబడిన భాగాన్ని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కోర్టు సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. అయితే మిగిలిన 16 సెంట్ల స్థలం తమదేనని కోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చిందని, ఆ మేరకు ఆ స్థలం తమకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.2005లో తమ తాత మరణించిన తర్వాత కూడా కొందరు వ్యక్తులు మళ్లీ భూమిపై హక్కులు కోరుతూ బెదిరింపులకు దిగారని, దీంతో 2007లో మళ్లీ కోర్టును ఆశ్రయించామని చెప్పారు. ఆ కేసులో కూడా తమకే అనుకూలంగా తీర్పు వచ్చిందని, హైకోర్టు కమిషనర్ పర్యవేక్షణలో పోలీస్ రక్షణతో మండల సర్వేయర్ ద్వారా 16 సెంట్ల స్థలాన్ని కొలతలు వేసి తమకు అప్పగించారని వివరించారు. 2017లో హైకోర్టు ఆదేశాల ఆధారంగా తమ పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, అందులో ఎలాంటి అక్రమం లేదని స్పష్టం చేశారు. మా వద్ద అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయని, కోర్టు ఆదేశాలను ఆధారంగా చేసుకొని మాత్రమే రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్ అంటూ ప్రచారం చేయడం పూర్తిగా తప్పుడు ఆరోపణ అని వారు పేర్కొన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు తమపై అసత్య ప్రచారం చేస్తూ, భూమిని ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పులను ధిక్కరిస్తూ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మా మీద ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే, భయభ్రాంతులకు గురిచేస్తే వారిపై కఠిన లీగల్ యాక్షన్ తీసుకుంటాం అని స్పష్టం చేశారు. ఈ వివాదం నేపథ్యంలో చెల్లూరు గ్రామంలో పాఠశాల భూమి అంశం మరింత చర్చనీయాంశంగా మారగా, వాస్తవ పరిస్థితులపై అధికారుల సమగ్ర విచారణ అవసరమని గ్రామస్తులు భావిస్తున్నారు.

# ఒంగోలు త్రోవగుంట ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద బూచేపల్లి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08





ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ABNలో కొత్త పలుకు పేరుతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డిని,పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ, నికృష్టమైన భాషతో దూషించిన తీరుకు నిరసనగా బుధవారం ఉదయం ఒంగోలు లోని త్రోవగుంట ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వైఎస్సార్సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ గౌరవ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ కు వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక కడుపుమంటతోనే ఏబీఎన్ రాధాకృష్ణ చెత్త పలుకులు పలికారని విమర్శించారు.సభ్యసమాజం తల దించుకునేలా ఏబీఎన్ లో రాధాకృష్ణ వైఎస్సార్సీపీ నాయకులు, వారి భార్యలపై రాసిన రాతలను తీవ్రంగా ఖండించారు.కేవలం చంద్రబాబును మోసెందుకు, ఆయన మెప్పుకోసం జర్నలిజం ముసుగులో ఏబీఎన్ ఇష్టమొచ్చినట్లు రాతలు రాస్తోందని విమర్శించారు. మహిళలను ఉద్దేశించి పైశాచిక కామెంట్స్ చేసిన రాధాకృష్ణ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు.ఈనిరసనలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్,మాజీ MLA లు కె. పి. నాగార్జున రెడ్డి, కె. ఆదేన్న ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి,రాష్ట్ర అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శులు కె. వి. రమణా రెడ్డి,వై వెంకటేశ్వర రావు,బొట్ల రామారావు, కటారి శంకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం నుండి వైయం ప్రసాద్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం,ఎంపీపీ గాయం సావిత్రి, పులి శాంతి,తమ్మనేని సుజాత,అయిమల్ల నాగమణి,భవనం కృష్ణారెడ్డి,వేసపోగు గురు ప్రసాద్, షకీల,మద్దిశెట్టి భారతి,సుస్మిత ,లక్ష్మి,సంగటి మహేంద్రరెడ్డి,వేసపోగు సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పేడు సర్పంచులకు ఘన వీడ్కోలు...

ఏర్పేడు స్వర్ణసాగరం ఏప్రిల్ 8



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఏర్పేడు మండల సర్పంచుల పదవీకాలం ముగియడంతో, వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 'సర్పంచుల అభినందన సభ'ను పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులందరికీ శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆముదురు, అంజిమేడు, బండారుపల్లి, చెన్నంపల్లి, చిందేపల్లి, చింతలపాలెం, గుడిమల్లం, గుండ్ల కండ్రిగ, జంగాలపల్లి, కోబాక, కొత్త వీరాపురం, కందాడు, మాధవ మాల, మడిబాక, మన్న సముద్రం, మీర్లపాక, మోదుగులపాలెం, మునగలపాలెం, ముసిలిపాడు, నచ్చనేరి, పాగాలి, పల్లం, వంగూరు, పాపా నాయుడుపేట, పాతవీరాపురం, పెనగడ్డం, పెనుమల్లం, రాజులపాలెం, రావిల్లవారి కండ్రిగ, సరస్వతి కండ్రిగ, సీతారాంపేట, వికృతమాల, ఏర్పేడు గ్రామాలకు చెందిన సర్పంచులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వారు చూపిన కృషి అభినందనీయమన్నారు.ఇక సర్పంచులు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మధుసూదన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచి, గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని భావోద్వేగంగా చెప్పారు. ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి గారిని గజమాలతో సత్కరించి, పుష్పాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, శంకర్ రెడ్డి, గురునాథం, శ్రీనివాసులు, ప్రభు, జనార్దన్ యాదవ్, రత్న యాదవ్, సుబ్రమణ్యం, రామ్మూర్తి, మునిరెడ్డి, పెరుమాళ్, చిన్న, భాస్కర్ రెడ్డి, మునిరత్నం, నాగార్జున రెడ్డి, బిల్లు బత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆల్తూరుపాడు రైతులకు న్యాయం చేస్తాం భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు

స్వర్ణ సాగరం దక్కిలి,( ఏప్రిల్ 8)



తిరుపతి జిల్లా దక్కిలి మండలం ఆల్తూరుపాడు రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి ఆర్డీవో బాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆల్తూరుపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రిజర్వాయర్ నిర్మాణంతో సాగుభూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా సాగుకు అనువైన భూములు కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఆల్తూరుపాడు సహకార సంఘం అధ్యక్షుడు చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లపై గర్జించిన ఏఐటీయూసీ... "మోదీకి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం"

## ఏఐటీయూసీ మహాసభలో రావులపల్లి రవీంద్రనాథ్ ఆగ్రహం.

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08





కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు తమ పోరాటం ఆగదని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ స్పష్టం చేశారు. బుధవారం మార్కాపురం జిల్లా ఏఐటీయూసీ ప్రథమ మహాసభ కనిగిరి ఒంగోలు బస్టాండ్ సమీపంలోని షాదీ ఖానాలో ఘనంగా జరిగింది. ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు అందే నాసరయ్య ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల రక్షణ కోసం అఖిల భారత కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక నియమావళులు కార్మిక హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. వందేళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ఈ నియమావళుల ద్వారా బలహీనపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల పేరిట వేల కోట్ల విలువైన భూములను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు."లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చినా కార్మికులు లేకుండా ఉత్పత్తి సాధ్యమా? సమాజం కార్మికుల మీదే ఆధారపడి ఉంటుంది" అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం కార్మికులకు సమస్యలు వచ్చినప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.కార్మిక శాఖలు క్షీణించడం, కార్మిక కోర్టుల రద్దు, భవిష్యనిధి సమస్యలు, సామాజిక భద్రతా చట్టాల లోపం, కనీస వేతనాల లేమి, పని గంటల పెరుగుదల వంటి అంశాలను ప్రస్తావిస్తూ కార్మికులపై దోపిడీ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కేంద్రం 90 శాతం నిధులు,రాష్ట్రం 10 శాతం వాటా కల్పించడంతో కూలీలకు మెరుగైన ఉపాధి లభించేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం కొత్త విధానాల పేరిట కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతూ పథకాన్ని నీరుగారుస్తోందని మండిపడ్డారు. దీనివల్ల కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక నియమావళులను వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో తీవ్ర రాజకీయ పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.కార్మికుల ఐక్యతే తమ బలం అని, హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, ఉమ్మడి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.డి. మౌలాలి, మహాసభ అధ్యక్షులుగా కేవీ కృష్ణ గౌడ్, పాలపర్తి మస్తానరావు, షేక్ ఖాసింపీరా వ్యవహరించారు. డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పి. ప్రభాకర్ రావు, దాసరి మల్లికార్జునరావు, కనిగిరి కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి జి.పి. రామారావు పాల్గొని ప్రసంగించారు.జిల్లాల్లోని నాలుగు నియోజకవర్గాల నుండి ఏఐటీయూసీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15906



# ఘనంగా దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి జన్మదినం ఎస్టీ కాలనీ ప్రజలకు పాదరక్షల పంపిణీ





ముత్తుకూరు..స్వర్ణ సాగరం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దువ్వూరు విశ్వ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మిట్టపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అభిమానులు కలిసి సేవా కార్యక్రమాలు చేపట్టి ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని ఎస్టీ కాలనీలోని 100 కుటుంబాలకు పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక సేవా భావాన్ని ప్రతిబింబించింది.అనంతరం విశ్వమోహన్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి, గ్రామస్తులు, అభిమానులు, నాయకులకు పంచిపెట్టారు. జన్మదిన వేడు కల సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకుడు సుమన్ మాట్లాడుతూ, "మా నాయకుడు విశ్వమోహన్ రెడ్డి గారు పేద ప్రజల పాలిట ఆపన్నహస్తం. ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ఆదుకునే మ నసున్న నాయకుడు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది" అని తెలిపా రు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సుమన్, మహిళా నాయ కురాలు దార విజయమ్మ, శేఖర్, రమేష్, ప్రసాద్, గంగాధర్, కృష్ణ, సుధీర్, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ట్రాన్స్ఫార్మర్ల దొంగలు అరెస్ట్..!

**-వారి వద్ద నుండి నాలుగు లక్షల విలువచేసే 350 కేజీల కాపర్ రికవరీ.**

**-ఒక మోటార్ సైకిల్ ,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం.**

**-8 కేసులు చేదించిన నాయుడుపేట పోలీసులు.**

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఏప్రిల్ 08.



తిరుపతి జిల్లా నాయుడుపేట పోలీసులు నాలుగు లక్షల విలువచేసే ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను,8 మంది దొంగలను బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక మోటారు సైకిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ గొర్రెపల్లి గుంట గ్రామానికి చెందిన పతంగి హేమంత్, మచ్చ చిన్న ఆల్లయ్య, జోషుల వారి కండ్రిగ సంబంధించిన బల్లవోలు వెంకటరమణయ్య, భీమవరం గ్రామానికి చెందిన తుపాకుల శీను, ఈగ మస్తాన్ సిద్ధపరెడ్డి మురుగేష్ మరో ఇద్దరితో సహా 8 మంది ఈరోజు మల్లం కూడలి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వ్యసనాలకు బానిసైనా వీళ్లు గుట్టుచప్పుడు కాకుండా రైతుల ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను అపహరించి.. 700 చొప్పున అమ్ముతూ వారు వ్యసనాలను తీర్చుకునే వారని,ఒక రైతు కొత్త ట్రాన్స్ఫార్మర్ను బిగించేందుకు రెండు లక్షలు నుండి 2,50,000 వరకు ఖర్చు అవుతుందని, అలాగే ఒక్కో ట్రాన్స్ఫారం కింద పది ఎకరాల సాగు ఆధారపడి ఉందని ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొన్నా పోలీసులు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో కేసు నమోదు చేశారు. అక్కడనుండి నిఘా ఉంచిన పోలీసులు వీళ్లను మల్లాం కూడలి వద్ద అరెస్టు చేశారని తెలిపారు. విచారనలో ఈ దొంగలు ఎనిమిది ట్రాన్స్ఫార్మర్ లను దొంగలించినట్లు వారు తెలిపారని,వారి వద్ద నుండి నాలుగు లక్షల 20 వేల రూపాయల విలువచేసే రాగి వైర్లను, ఒక మోటార్ సైకిల్ ను మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు,అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు,పోలీసు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాశ్రేణిలో ఆనంద వేడుకలుఅక్రమ కేసులో బెయిల్ పై విడుదల

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 8.




స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకున్నందుకు వైకాపాశ్రేణులపై అక్రమంగా కేసులు బనాయించి గత 22 రోజులుగా రిమాండ్ కు తరలించి బుధవారం వేలు పై విడుదల కావడంతో వైకోపాసినిల్లో ఆనందం నిండాయి. కల్వకూరు గ్రామం వద్ద సొల్లు ముఖ్య నిధులు యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామారెడ్డి సత్యనారాయణరెడ్డి నేతృత్వంలో పలువురు నాయకులు రైతులు కలిసి ఇసుక అక్రమ త్రవ్వకాలను అడ్డుకోవడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా స్వర్ణముఖిలో యంత్రాలతో అక్రమ త్రవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్లును, కూటమి నేతలను పట్టించుకోకుండా ప్రశ్నించిన వైకాపా శ్రేణుల పైన అక్రమంగా కేసులు బనాయించి, రిమాండ్ కు తరలించారు. రిమాండ్ కు తరలించిన 12 మందిలో సత్యనారాయణ రెడ్డి మినహా తక్కిన 11 మందిని బుధవారం బెయిల్ పై విడుదల చేశారు. గత మూడు వారాలుగా కుటుంబ సభ్యులకు దూరమైన వైకాపా నాయకులు రైతులు ఇంటికి చేరుకోవడంతో ఆయా కుటుంబాల్లో ఆనంద సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పరామర్శ అక్రమ కేసులో అరెస్ట్ అయ్యే బెయిల్ పై విడుదలైన పెళ్లకూరు మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి నివాసానికి శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తన అనుచరులతో కలిసి చేరుకున్నారు. శేఖర్ రెడ్డిని పూలమాలలతో సత్కరించి అభినందించారు. కూటమిపాలకులు ఎన్ని కేసులు పెట్టినా వెనుక అడుగు వేసేది లేదంటూ అటు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని మధుసూదన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేటి నుంచి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..

మనుబోలు, స్వర్ణసాగరం:



నేడు గురువారం త్రిసులేశ్వరుడు త్రివేణి సంగమం వద్ద వెలసివున్న సంగమేశ్వరుని వద్దకి పయనం..**పురాణగాథ**:మనుబోలులో శ్రీ కామాక్షితాయి సమేత బ్రహ్మేహేశ్వరస్వామి దేవస్థానం ఉంది ,ఆ ఆలయాన్ని కామాక్షి దేవి మెట్టినిల్లు గాను ,బద్వేలు క్రాస్ రోడ్ లో ఉన్న శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వర ఆలయాన్ని పుట్టినిల్లు గాను ,మనుబోలు గ్రామాప్రజలు భావించి .స్వామి వారికళ్యాణ నిమ్మితం శివునికి పెళ్లి పెద్దగా త్రిసులేశ్వరుడు (సులప్ప)ని గ్రామప్రజలు మనుబోలు నుంచి సంగమేశ్వర ఆలయం వద్దకి తీసుకెళ్లి ,అక్కడ ధ్వజారోహణ చేసి శ్రీ కామాక్షితాయి సంగమేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభిస్తారు..ప్రతి సంవత్సరం ఈ బ్రహ్మోత్సవాలు కి వారం,తిథి చూడరు ,ఎందుకంటే ప్రతి సంవత్సరం ఉగాది తరువాత ,పాడి పంటలు చేతికి వచ్చిన తరుణం లో ఏప్రిల్ 9 నుంచి 17వరకు ఈ శ్రీ కామాక్షితాయి సంగమేశ్వర బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితీ .పచ్చటి తోరణాలతో గ్రామ పొలిమేరలు అలంకరిస్తారు. ఎంతో అద్భుతం గా సాగే ఈ త్రిశూలేశ్వరుడు ఆగమనం బుజాల మీద మోయడం కోసం అవివాహితులు పోటీ పడడం గమనార్హం..గ్రామస్తులే కాక దుర ప్రాంత ప్రజలు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. త్రిశూలేస్వరుడు సంగమేశ్వరుడిని చేరిన తదుపరి ఇక్కడ ఆలయం లో గణపతి పూజ, పుణ్యవచనం,మృతిక సంగ్రహణ తదుపరి ధ్వజారోహణం నిర్వహిస్తారు. నైవేద్యం గా 'కొడిముద్ద' ప్రసాదం గా ఇవ్వడం జరుగుతుంది... పిల్లలు లేని ఎందరికో ఈ సంగమేశ్వరుడు కొడిముద్ద ప్రసాదం ద్వారా సంతానం కలగడం కొన్ని ఏళ్లుగా అందరి నమ్మకం.

# వ్యవసాయ సాంకేతిక సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో కిసాన్ గోష్టి కార్యక్రమం

అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగార్జున్ సాగర్, శాస్త్రవేత్తలు సమక్షంలో అనవగాహన

స్వర్ణసాగరం వాకాడు



మండల కేంద్రంలోని సచివాలయం-2 లోని రైతుసేవా కేంద్రం నందు నాయుడుపేట అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.నాగార్జున సాగర్, శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ సాంకేతిక సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో కిసాన్ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాకాడు మండల టీడీపీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగార్జున సాగర్ మాట్లాడుతూ ఎర్లీ కరీఫ్ వరి సీజన్ లో రైతులు వేసుకోవాల్సిన వరి రకాలలో వచ్చే వివిధ రకాల తెగుళ్లు, ఇతర సమస్యలకు శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలను రైతులు చాలా ఆసక్తిగా విని తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారని ఈకార్యక్రమం ద్వారా రైతులు ఖర్చులు తగ్గించుకొని మంచి దిగుబళ్లు సాధించి అధిక ఆదాయం పొందేలా అవగాహన కల్పించడం జరిగిందని,అలాగే రైతులు రసాయనిక ఎరువులపై ఆధారపడకుండా జీలగ, జనము, పిల్లి పెసర, వంటి పచ్చిరొట్టి పంటలను వేసి ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకొని భవిష్యత్ తరాలకు భూమిని కలుషితం కాకుండా చెయ్యాలని సూచించారన్నారు. రాబోయే రబి పంటలు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ ఆఫీసర్ దీప, తుపిలి సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, అగ్రికల్చర్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి ప్రజ్వలన చేసిన రత్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ చైర్ పర్సన్ కె వేణుగోపాల్.

విద్యార్థి దశ క్రమశిక్షణ భవిష్యత్తుకు పునాది.

చైర్ పర్సన్ కె వేణుగోపాల్.

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం




విద్యార్థి దశ క్రమశిక్షణ భవిష్యత్తుకు పునాది అవుతుందని రత్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ చైర్ పర్సన్ కే వేణుగోపాల్ అన్నారు. బుధవారం కళాశాల నందు రత్నం ఉత్సవ్ -2026 కార్యక్రమాన్ని యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. చైర్ పర్సన్ కే వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రిన్సిపల్ వై ప్రపూర్ణ చంద్ర, వైస్ ప్రిన్సిపాల్ పి వేణుగోపాలయ్య, స్కూల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎం శశికాంత్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని పావని భరతనాట్యం అలరించింది. బీఫామ్ , ఫామ్ డి నందు టాపర్స్ గా నిలిచిన ఎం వెంకటసరయు , రుచిత, జహీరా, వైష్ణవి ,అనూష , ఉదయ చంద్రిక, స్వాతి ,హిమశ్రీ ,లాలస, ఆకాంక్ష ,నవ్య యాదవ్, కావ్య శ్రీ ,నిహారిక ,స్వీటీ సంతోషి ,భువన శ్రీ, షేక్ లాసిన్ లకు ప్రశంస పత్రాలు అందజేసి మెడల్స్ బహుకరించారు . క్రీడల్లో రాణించిన విద్యార్థిని, విద్యార్థులకు షీల్డ్ అందజేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడారు. వైద్యరంగంలో పేరు గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపురం రేషన్ దుకాణంలో అక్రమాలు బహిర్గతం డీలర్పై 6ఏ కేసు నమోదు

స్వర్ణ సాగరం దక్కిలి, (ఏప్రిల్ 8)



తిరుపతి జిల్లా దక్కిలి మండలంలోని శ్రీపురం గ్రామంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) అమలులో లోపాలు వెలుగుచూశాయి. బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో రేషన్ దుకాణం--2లో గణనీయమైన అక్రమాలు బయటపడ్డాయి. ప్రజలకు సరఫరా చేయాల్సిన బియ్యంలో తేడాలు ఉండటమే కాకుండా, వినియోగదారులకు తెలియజేయాల్సిన కీలక సమాచారాన్ని దాచిపెట్టడం గమనార్హమైంది.తనిఖీల సందర్భంగా రికార్డుల్లో చూపిన నిల్వలతో పోల్చితే 15 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. అదేవిధంగా రేషన్ దుకాణంలో తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన ధరల పట్టికను ఏర్పాటు చేయకపోవడం కూడా బయటపడింది. ఈ రెండు అంశాలు ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించడమేనని తహసీల్దార్ శ్రీనివాసులు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్పై 6ఏ కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ శ్రీనివాసులు వెల్లడించారు. ప్రజలకు న్యాయంగా సరఫరా అందేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అండగా నిలవాల్సిన రేషన్ వ్యవస్థలో ఇలాంటి అక్రమాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు చేపడుతున్న ఆకస్మిక తనిఖీలు అక్రమాలకు చెక్ పెట్టడంలో కీలకంగా మారుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇకపై ఇలాంటి ఉల్లంఘనలు ఎక్కడైనా గుర్తించినా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ స్పష్టం చేస్తున్నాయి.

# మార్కెట్ డైరెక్టర్ మాధవరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 08



రేణిగుంట మండలం తిమ్మయ్య గుంట గ్రామంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్ సుధీర్ రెడ్డి పర్యటించారు. శ్రీకాళహస్తి మార్కెట్ డైరెక్టర్ మాధవరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో, ఆయనను పరామర్శించేందుకు ఎమ్మెల్యే స్వయంగా మాధవరెడ్డి నివాసానికి చేరుకున్నారు. మాధవరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ పరంగాను వ్యక్తిగతంగాను అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు, రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ భాష, కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ టీడీపీ సీనియర్ నాయకులు బుజ్జి రెడ్డి పాల్గొన్నారు. అలాగే అన్నాస్వామి పల్లి టీడీపీ సీనియర్ నాయకులు ముచ్చెలి భాస్కర్ రెడ్డి, అన్నాస్వామి పల్లి గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కాపీ రెడ్డి నాదమునిరెడ్డి, వెంకట మునిరెడ్డి, చెంచయ్య, చంద్రయ్య యాదవ్, జనార్ధన్ రెడ్డి, రాజేంద్ర, చెంగల్ రాయలు, వీరేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటాపురం చందు తదితరులు పాల్గొన్నారు. ?రేణిగుంట మండల పట్టణ అధ్యక్షులతో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొని మాధవరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ, పార్టీ బలోపేతంలోనూ చురుగ్గా వ్యవహరించే నాయకులకు అండగా ఉండడం తన బాధ్యతని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మామండూరు రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 08




రేణిగుంట మండలం పరిధిలోని కోడూరు రేణిగుంట ప్రధాన రహదారిపై మామండూరు గ్రామం సమీపంలో 08-04-2026 తెల్లవారుజామున సుమారు 02:00 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. మహారాష్ట్ర రాష్ట్రం, షోలాపూర్ జిల్లా, ఘెరాడి మండలం, మెటకరవడి గ్రామానికి చెందిన విజయ్ బాలు కోకెర (వయస్సు 25 సం), లారీ నం. ఎం హెచ్ 46 హెచ్ 7659 డ్రైవర్గా పని చేస్తూ, అహ్మదాబాద్ నుండి చెన్నై పోర్టుకు మెడికల్ పరికరాలు తీసుకెళ్తుండగా, అదే లారీలో క్లీనర్గా శుభం కాకా సాహెబ్ జుజారే (వయస్సు 21 సంవత్సరాలు) ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో రేణిగుంట వైపు నుండి కోడూరు వైపు వస్తున్న లారీ నం. ఏపీ 39 టీ టీ 1137 డ్రైవర్ చోటు యాదవ్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ, ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయడానికి కుడివైపుకు వచ్చి, ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రెండు లారీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. లారీ క్లీనర్ శుభం కాకా సాహెబ్ జుజారేకు పెదవుల వద్ద, కుడి కాలు మరియు కుడి చేతికి గాయాలు కాగా, మరొక లారీ డ్రైవర్ చోటు యాదవ్కూ కుడి కాలుకు గాయం అయ్యింది. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో కు తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటనపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్పై తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేణిగుంట పోలీసులు తెలిపారు.